నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
ఆదివారం | డిసెంబర్ 10, 2023 | www.navatelangana.com

పరిగి ఎమ్మెల్యే కు మంత్రి పదవి ఇవ్వాలి



నవతెలంగాణ- మహమ్మదాబాద్

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన పరిగి ఎమ్మెల్యేకు టి రామ్మోహన్ రెడ్డికి వెంటనే మంత్రి పదవి ఇవ్వాలని టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ పవన్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవలందించి పరిగి నియోజకవర్గం పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉండి సేవకునిగా పనిచేసిన నాయకుడు తెలిపారు. పరిగి నియోజక వర్గం నుంచి రెండవ సారీ ఎమ్మెల్యే కావడంతో పాటు అనుభవం ఉన్న నాయకుడు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని మంత్రి పదవి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

జూపల్లికి ఎక్సైజ్ టూరిజం శాఖ

- గతంలోనూ ఇదే జిల్లాకు ఈ శాఖలు
- ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా

పర్యాటక కేంద్రంగా మారే అవకాశం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం శాఖ మాత్యులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు కేటాయించారు. ఈ శాఖను గతంలో మహబూ బ్‌నగర్ ఎమ్మెల్యే వీ.శ్రీనివాస్ గౌడ్ కు ఇచ్చారు. చారిత్రిక నేపథ్యం కలిగిన మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ కు చెందిన ఎమ్మెల్యేకు టూరిజం ఎక్సైజ్ శాఖ కేటాయించడం పట్ల ఉమ్మడి జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కృష్ణ తుంగభద్ర నదులు విస్తారమైన నల్లమల అడవి ప్రాంతం అటవీ ప్రాంతంలో అరుదైన జలపాతాలు కొండలు లోయలు ఉండడం వల్ల ఇవి పర్యాటక కేంద్రంగా మారుతాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆబ్కారి శాఖ సైతం కీలకమైనది. ప్రభుత్వానికి రెవెన్యూను సమకూర్చేశాక ఎక్సైజ్. ఒకటి రెవిన్యూ ను ఇచ్చేశాక మరొకటి పర్యాటకంగా అభివృద్ధి చెందే శాఖను జూపల్లి కృష్ణారావుకు కేటాయించడం అభివృద్ధిలో ఒక అడుగు ముందుకు వేయడమే. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అత్యధికంగా ఓట్లు సంపాదించిన మరో ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు వంశీకృష్ణకు సైతం మంత్రి పదవి వస్తుందనే చర్చ జరుగుతుంది. ఈ జిల్లా నుండి అంచలంచెలుగా ఎదిగిన ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం మరో ఎమ్మెల్యే ఆబ్కారి టూరిజం శాఖలకు మంత్రి కావడం వీరితోపాటు మరో వ్యక్తికి అవకాశం కల్పిస్తే అభివృద్ధిలో పాలమూరు దూసుకుపోతుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

కరాటే పోటీలలో బంగారు పతకాలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



అంతర్జాతీయ కరాటే పోటీలలో కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులకు బంగారు పతకాలు సాధించారు. శనివారం జిల్లా కేంద్రం లో పథకాలు సాధించిన విద్యార్థులను అకాడమీ ప్రతినిధులు అభిన ందించారు. తెలంగాణ రాష్ట్రం వేదికగా హైదరాబాద్ లో ఇటీవలే మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ అంతర్జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. ఈ పోటీల్లో జిల్లా కేంద్రంలోని గాంధీ రోడ్ స్కూల్లో శిక్షణ పొందుతున్న నలుగురు విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల కటాస్ విభాగంలో సుఫియన్ అలీ, మహమ్మద్ అవేజ్, మరియా బేగం , మహమ్మద్ సాబీర్ పాషా నాలుగు నాలుగు బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను గాంధీ రోడ్ స్కూల్లో ఘనంగా శాలువాతోసన్మానించి మెడల్స్, సర్టిఫికెట్ అందజేసి అభినందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి చెన్న వీరయ్య మాట్లాడుతూ కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించడం సంతోషముగా ఉందన్నారు. అదేవిధంగా గతంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి నేపాల్‌లో జరిగిన పోటీలలో పాల్గొని మహబూబ్‌నగర్ జిల్లాకు పేరు తెచ్చారన్నారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించి కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీ కి గుర్తింపు తేవాలన్నారు. ఆర్ష్ జమీల్ ఇటీవల జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ గేమ్స్ లో బంగారు పతకం సాధించి భూపాల్ లో జరిగే పోటీలకు వెళుతున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ జనరల్ సెక్రెటరీ ఎంఏ జాకీ , చైర్మన్ లక్ష్మణ్, మహమూద్ అలీ సనా, కింగ్ షోటోకాన్ ఫౌండర్ మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ, మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు పతకాలు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. మరియా బేగం , సాబీర్ పాష అల్ నూర్ స్కూల్ కు చెందిన విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్ నజియా సుల్తానా అభినందించారు.

పట్టాలెక్కిన పాలన : ఎమ్మెల్సీ

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టడంతో ఇక అభివృద్ధి పట్టాలు ఎక్కిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సంక్షేమ రాజ్యాంగ మారబోతుందని ఎమ్మెల్సీ కూచు కుల్ల దామోదర్ రెడ్డి అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రొటెం స్పీకర్ ప్రారంభించారు. శాసన సభ ఆవరణలో మహాలక్ష్మి, చేయూత పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎక్కడకి అయినా బస్సుల్లో ఇక నుంచి ఉచితంగా ప్రయాణం చేయవచ్చనీ, ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీలలో ఉచితం అని దామోదర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఆవరణలో మూడు బస్‌లను ముఖ్యమంత్రి ప్రారంభించారనీ ఆరోగ్య శ్రీ పథకాన్ని సైతం తాము ప్రారంభించినట్టు చెప్పారు. 2009, డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. తెలంగాణ తల్లి అంటే సోనియమ్మ ప్రతిరూపం కనిపిస్తుందన్నారు. తనది తెలంగాణ అని చెప్పుకునే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారని ఆయన కొనియాడారు. తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారంటీలను ఇచ్చారన్నారు. ఇవాళ ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. మహిళలు ఈరోజు నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చన్నారు. తెలంగాణను సంక్షేమ రాజ్యంగా మారుస్తామని సిఎం భరోసా ఇచ్చారని తెలిపారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

నవ తెలంగాణ- మిడ్జిల్

షారోన్ యోబు మెమోరియల్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బిల్ గేట్స్ రెడ్డి , రాజరత్నం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరానికి యశోద హాస్పిటల్ హైదరాబాద్ నుండి డాక్టర్లు ఆదిత్య ఎండి, డిఎం. శ్రీలత ఎంబీబీఎస్, రిషిక పాల్గొంటారని తెలిపారు. ఈ యొక్క వైద్య శిబిరం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉంటుంది అని తెలిపారు .ఈ వైద్య శిబిరంలో ఆర్బిఎస్, ఈసీజీ, ముఖ్యంగా గుండెకు సంబంధించిన 2%ు%ఎకో వంటి పరీక్షలతోపాటు, గుండె మరియు స్త్రీలకు సంబంధించిన వైద్యునిపుణులచే చికిత్స అందించనున్నట్లు వారు తెలిపారు. కావున మిడ్జిల్ మండల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా గుండె సంబంధించిన పరీక్షలు చేయించుకొని కోవాలని ప్రజలను కోరారు.

కొత్త ప్రభుత్వం పై కోటి ఆశలు

- పని ఒత్తడి తగ్గి వేతనాలు పెంచుతారని ఎదురుచూపు
- నిరుద్యోగులు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేసే వారి కి భరోసా కోసం..
- అంగన్వాడీ, ఆశ రెండో, ఏఎన్ఎంల నిరీక్షణ



తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువుదీరాక తమ బతుకుల్లో మార్పు వస్తుందని చిరు ఉద్యోగులు, నిరుద్యోగులు కలలుగంటున్నారు. ముఖ్యంగా కొత్త రాష్ట్రంలో పనిఒత్తని తగ్గించి వేతనాలు పెంచుతారని ఉద్యోగస్తులు ధీమాతో ఉన్నారు.అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, రెండవ శ్రేణి ఆరోగ్య కార్యకర్తలు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బంది ప్రభుత్వం నుండి భరోసా వస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నారు.

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన యువతను పట్టించుకోకపోవడం వల్లనే బిఆర్ఎస్ ను గద్దె దించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు నిరుద్యోగులకు పట్ల పారదర్శకంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు.ఆశాలు అంగన్‌వాడీ సెంటర్లలో కార్యకర్తలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పనిచేస్తారు. ఆశాలు అంగన్‌వాడీ టీచర్ల పని ఆ సమయానికే పరిమితం కావడం లేదు. వీరికి పని భారం పెంచుతున్నారు. ముఖ్యంగా అంగన్వాడీలకు ఇంటికి వెళ్లాక కూడా గంటలకొద్దీ పని చేయాల్సి వస్తోంది. దీంతో పనిభారం తట్టుకోలేక వారు సతమతమవుతున్నారు. వీరు రోజంతా అంగన్‌వాడీ సెంటర్‌తో పాటు సందర్భానుసారంగా వివిధ శాఖలకు సంబంధించి ఫీల్డ్ వర్క్ చేస్తుంటారు. తీరా ఇంటికి వెళ్లాక కూడా వారు సెంటర్ పనులే చేయాల్సి వస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సరుకులు, గర్భిణులు, బాలింతలు, పిల్లల హాజ రుతో పాటు వారికి సరు కులు అందించిన వివరాలు, గృహ సందర్శన తదితర వివరాలన్నీ నమోదు చేసేం దుకు అంగన్‌వాడీ టీచర్లు రిజిస్టర్లు ఉపయోగిస్తున్నా రు. అయితే తెలంగాణ ప్రభుత్వం కొన్నేళ్ల క్రితం అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు ఇచ్చింది. ఈ ఫోన్లలో సుమారు 15 యాప్‌లు పొందుపరిచారు. రిజిస్టర్లలో నమోదు చేసిన వివరాలను ఈ యాప్‌లలో కూడా నమోదు చేయాల్సి ఉంటుంది. అంగన్‌వాడీ సెంటర్లలో క్షణం తీరిక లేకుండా పనిచేసే టీచర్లకు ఇది అదనపు పనిభారంగా మారింది. ఇంటికి వెళ్లాక ఫోన్లలో వివరాలు నమోదు చేయడానికి 6 గంటలకు పైగా సమయం పడుతోందని, తాము ఇంటి పనులు కూడా చేసుకోలేక పోతున్నామని అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇక ఆశాలు మధ్యాహ్న భోజన కార్మికులు రెండవ శ్రేణి ఆరోగ్య కార్యకర్తలు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న సిబ్బంది కేంద్ర ప్రభుత్వంలో పని చేస్తున్నవారు ఎన్నో రోజులుగా ఆందోళన చేస్తున్నారు. టిఆర్ఎస్ ఉన్నంతకాలం నిరుద్యోగులను కార్మికుల పట్ల పారదర్శకంగా వ్యవహరించలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అయినా వీరి పట్ల ప్రత్యేక కార్యచరణ మొదలుపెడతారాని ఆశిస్తున్నారు.

ఆరోగ్యవంతమైన గ్రామాన్ని తీర్చిదిద్దడంలో ఆశా కార్యకర్తలు ముఖ్యులు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు వీరికి ఒక నిర్దిష్టమైన వేతనము లేదు. కాన్పులు ఆపరేషన్లు చేయించుకున్న సంఖ్యను బట్టి వీరికి కొంత అమౌంట్ ఇస్తున్నారు. ఒక్కో నెలలో కాన్పులు ఆపరేషన్ లేకుంటే వేతనాలు ఉండవు. గ్రామాలలో బాలింతలు చిన్నపిల్లలు ఏ వ్యాధికి గురైన వీరే ఆసుపత్రికి తీసుకెళ్తారు. ముఖ్యంగా దగ్గు టీబి మలేరియా బోదకాలు హెచ్ఐవి ఒంటి రోగాలను గుర్తించి మెడిసిన్స్ అందజేయాల్సి ఉంటుంది. ఎన్ని సేవలు చేసిన వీళ్ళకి ఒక బేసిక్ వేతనం లేకపోవడం పట్ల మీరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ మధ్యాహ్న భోజన కార్మికుల కొరకు మరి దయనీయం. వీరిని ఎప్పుడు విధుల నుండి తొలగిస్తారో తెలియదు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోనైనా ఉద్యోగ భద్రత కనీస వేతన చట్టం అమలు చేయాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

మహిళలు ఉచిత ఆర్టీసీ సౌకర్యం ఉపయోగించుకోండి : కలెక్టర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లాలోని మహిళలు ఉచిత ఆర్టీసీ సౌకర్యం ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లాలో ప్రారంభమైన మహిళల ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సదుపాయాల గ్యారంటీ పథకాలను ప్రారంభించారు. జిల్లాలో 70 పల్లె వెలుగు బస్సులు, 36 ఎక్స్ ప్రెస్ సర్వీస్ లలో మహిళలకు శనివారం నుండే ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద సంవత్సరానికి కుటుంబానికి 10 లక్షల రూపాయల వరకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందుతున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయ తలపెట్టిన 6 గ్యారంటీలలో రెండు గ్యారంటీలైన మహాలక్ష్మి, చేయూత పథకాల కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద పది లక్షల రూపాయల కార్పొరేట్ వైద్య సదుపాయాల ను అందుబాటులోకి వచ్చాయన్నారు. రెండు పథకాలను ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శనివారం నుండి జిల్లాలోని మహిళలు, బాలికలు ట్రాన్స్ జెండర్లు, పాఠశాల, కళాశాల విద్యార్థినులు, అదేవిధంగా పనిచేసే మహిళలు రాష్ట్రంలో ఎక్కడ నుండి ఎక్కడికైనా తెలంగాణ ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు.మహిళలకు ఇది గొప్ప అవకాశమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలలో రెండు గారెంటీలను శనివారం ప్రారంభించిందని, ఇందులో ఒకటి మహాలక్ష్మి పథకం కార్యక్రమం కింద మహిళలు ఏదైనా గుర్తింపు కార్డును చూపించి ఆర్ టి సి బస్సులలో ఎక్కడి నుండి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చని, ముఖ్యంగా పల్లె వెలుగు, మెట్రో సర్వీసులు, ఎక్స్ప్రెస్ సర్వీసులు,ముందుగా రిజర్వేషన్ చేసుకున్న బస్సులలో తప్ప అన్నింటిలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేసి అందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆయన కోరారు. చేయూత కార్యక్రమం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ లో భాగంగా గతంలో సంవత్సరానికి కుటుంబానికి 5 లక్షల రూపాయల తో వైద్యం అందించడం జరిగిందని, ఇప్పుడు దానిని నూతన ప్రభుత్వం 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, గుర్తించిన అన్ని ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, అడిషనల్ ఎస్పీ రాములు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరిం టిన్డెంట్ డాక్టర్ జీవన్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి, డిపో మేనేజర్ సుజాత, ఆర్డీవో దుర్గ ప్రమీల, ఎంవిఐ నరేష్, ఆరోగ్య శ్రీ సేవల కో-ఆర్డినేటర్ స్వప్నపలువురు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా నేటి నుండి మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం చేయవచ్చు అని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత ప్రయాణం చేయవచ్చు అన్నారు. బస్సులో ప్రయాణం చేసిన సమయంలో మహిళలు ఏదైనా గుర్తింపు కార్డు చూపించి ప్రయాణం చేయవచ్చు జడ్చర్ల లోని కొత్త బస్టాండ్ దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు ప్రారంభించారు.



కాంగ్రెస్ మేనిఫెస్టోను అమలు చేయాలి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేయాలని సీపీఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వి వెంకట్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సమావేశం జరిగింది .సమావేశానికి సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ హాజరై ప్రసంగిస్తూ ముందుగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినందుకు సీఎం రేవంత్ కు అభినందనలు తెలిపారు .కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోను చిత్తశుద్ధితో అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్ లో ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, సాగు తాగునీరు అందించాలని. పెండింగ్లో ఉన్న బీమా, నెట్టెంపాడు ,జూరాల తదితర ప్రాజెక్టులను కూడా పూర్తి చేయాలని, ఉమ్మడి పాలమూరు జిల్లాలో వలసల నుండి ప్రజలకు విముక్తి చేయాలని, నిరుద్యోగులకు జాబ్ చార్ట్ విడుదల చేయాలని ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచాలని కోరారు. పాలమూరు జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఎన్నిక కావడం హర్షనీయం అన్నారు. ఆయన జిల్లా పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా సమస్యలను పరిష్కారానికి, అభివృద్ధికి పాటుప డాలన్నారు. పాలమూరు జిల్లాను భారత దేశ పటంలో అగ్రభాగాన అభివృద్ధి పరచాలని కోరారు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ గెలవడం ప్రజా వ్యతిరేక చర్యలను చేపడుతుందని మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని ,ప్రజల మధ్య అనైక్యత సృష్టించడమే బీజేపీలక్ష్యమన్నారు. బీజేపీ తిరోగమన విధానాలను ప్రజలు వ్యతిరేకించి పోరాడాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ మాట్లాడుతూ వామపక్ష పార్టీల ఐక్యతకు కృషి విస్తృతపరచాలని నిరంతరం ప్రజా ఉద్యమాలను చేపట్టి సీపీఐ(ఎం) ను బలోపేతం చేయడానికి కృషి చేయాలని పార్టీ సభ్యులను కార్యకర్తలను కోరారు. సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి .రాములు మాట్లాడుతూ జిల్లాలో నెల కొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారానికి సీఎంగా పదవి బాధ్యతలు చేపట్టారు రేవంత్ రెడ్డి కృషి చేయాలని ప్రజా సమస్యలను సీఎం దృష్టికి త్వరలోనే వెళ్తామన్నారు. సమావేశం లో సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, జిల్లా నాయకులు నల్లవెల్లి కురుమూర్తి, పద్మ ,నరసింహులు, చంద్రకాంత్ ,కడియాల మోహన్, లక్ష్మయ్య, రాజకుమార్, దీప్లా, జగన్ పాల్గొన్నారు.

వాడియాలలో ఉచిత డెంటల్ వైద్య శిబిరం



నవ తెలంగాణ- మిడ్జిల్

పేదలకు ఉచిత వైద్యం చేయడం ఎంతో సంతోషంగా ఉందని డాక్టర్ పవన్ కుమార్ తెలి పారు. మండలంలోని వాడియాల గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం సోనియా గధీ జన్మదినం సందర్భంగా ఉచిత డెంటల్ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మొత్తం వాడియాల గ్రామంలో 151 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ జన్మదినం జన్మదిన సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచి వెంకటేష్ గౌడ్, గ్రామస్తులు వీర్ల మల్లయ్య ప్రమోద్ గౌడు బిర్లా కృష్ణయ్య పాల్గొన్నారు.

కసిరెడ్డి నారాయణరెడ్డి అనే నేను..!

నవతెలంగాణ -కల్వకుర్తి



కసిరెడ్డి నారాయణరెడ్డి అనే నేను అంటూ అసెంబ్లీలో ఆయన శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి సంచలన విజయం సాధించారు. ఈరోజు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ద్వారా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. శాసనం ద్వారా నిర్మితమైన చట్టాలకు లోబడి పనిచేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. నాపై ఎంతో నమ్మకం ఉంచి ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించాలని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని చెప్పారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు.

ఎమ్మెల్యేగా యన్నం ప్రమాణస్వీకారం

నవ తెలంగాణ మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్ర మూడవ శాసన సభలు మహబూబ్ నగర్ నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యానం శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం హైదరాబాదులోని శాసనసభలో ఎంఐఎం పార్టీ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ వ్యవహరించగా శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఈ పదవిని ఉపయోగించుకొని ప్రజలకు అందరికీ సమానంగా సేవ చేస్తానని తెలిపారు.

వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్న ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామిని వెంటనే అమలు చెయ్యాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు మధుబాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చి దాన్ని డిసెంబర్ 9 నుండి అమలు చేయడం సంతోషకరమన్నారు..మహాలక్ష్మి పథకంపేరుతో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం,వికలాంగులకు ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ నిర్ణయాన్ని ప్రకటించాలని కోరారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

మహమ్మదాబాద్ : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కే ఎం నారాయణ, డీసీసీ ఉపాధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్సి చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ శాంతి రంగ్య, ఎంపిటిసి వెంకట్ రాములు, ఉప సర్పంచ్ అశోక్ ,కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి,ఈసా,శివ,వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : మండలంలో జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్ కంచం లక్ష్మణ్ ,మండల నాయకులు వేముల కృష్ణయ్య ,లింగం నాయక్ ,యాదిరెడ్డి, రఘుపతి రెడ్డి చెన్నయ్య , కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో ఎన్ హెచ్ 44 కాంగ్రెస్ పార్టీ జెండా దగ్గర మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య



బాలానగర్‌లో..

సీనియర్ నాయకులు పోలేపల్లి యాదయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కోస్గి మల్లేష్, బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, యువ నాయకుడు గణేష్, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

జడ్చర్ల : పట్టణంలోని సిగ్నల్ గడ్డ దగ్గర సోనియా గాంధీ గారి జన్మదినం ను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రేణులు, కార్యకర్తలు, కేక్ కట్ చేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు బూర్ల వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు మీనాజ్, రబ్బాని,నిత్యానందం బుక్కవెంకటేష్, టీవీ గౌడ్, బొక్క రాఘవేందర్, రఘు మండల, ధ్యాప అశోక్ రెడ్డి, నర్సింగ్ యాదవ్, రాంప్రసాద్, ఖానాపూర్ శ్రీకాంత్ రెడ్డి, మహిళా నాయకురాలు, సంధ్య, రాధిక, పాల్గొన్నారు.

బాలానగర్ : ఆల్ ఇండియా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు బాలానగర్ మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్,.జన్మదిన వేడుకల్లో వెంకటేశ్వర రెడ్డి వెంకట్ నాయక్ నర్సింహారెడ్డి భాస్కర్ నాయక్ కుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి తోపాటు పలువురు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

మిడ్జిల్ : పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకేరోజు రెండు గ్యారెంటీలు అమలు చేసి చూపిచ్చిందని ప్రజా సేవకుడు కాంగ్రెస్ నాయకులు కొప్పుల మధు అన్నారు. శనివారం మండలంలోని మల్లాపూర్ గ్రామంలో సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచ్ పెట్టారు ఈ సం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మిడ్జిల్ మండలం మాజీ మహిళాసంఘ అధ్యక్షురాలు వడ్డే సుగుణమ్మ, గ్రామమహిల సంఘఅధ్యక్షురాలు ఎరుకలి లక్ష్మమ్మ ఉపాధ్యక్షురాలు కొప్పుల బుచమ్మగారికి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో గ్రామపెద్దలు స్వామినాథం లింగం గౌడ్ ,కాలువ శ్రీనివాస్ రెడ్డి ,విభూతి శంకర్, తదితరులు వున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శుక్రవారం | సెప్టెంబర్ 01, 2023 | www.navatelangana.com


ప్రభుత్వ ఆస్పత్రిలోనే మెరుగైన వైద్యం



నవతెలంగాణ -వీపనగండ్ల

ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం అందుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత యోజన అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల 9వ తారీఖున గర్భవతులకు నిర్వహించి పరీక్షించడం జరుగుతుంది అందులో భాగంగానే ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ గర్భవతులను వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు రక్తహీనత, ఆరోగ్యం పట్ల, గర్భవతులు పాటించాల్సిన జాగ్రత్తలపై వివరించారు ప్రభుత్వ ఆసుపత్రిలోని కాన్పులు సురక్షితంగా చేయడం జరుగుతుందని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని ప్రభుత్వ ఆసుపత్రిలోని మెరుగైన వైద్యం అందుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు

గ్యాస్ సిలిండర్ దారులకు ఈ కేవైసీ



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ నందు గత కొన్ని రోజుల నుంచి గ్యాస్ సిలిండర్ దారులు ఈ కేవైసీ చేయుచుకుంటున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే సబ్సిడీ రావాలంటే ప్రతి ఒక్కరు సిలిండర్ గలవారు ప్రతి ఒక్కరు వచ్చి ఈ కేవైసీ(అప్డేషన్)చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క సిలిండర్ దారులు వారి యొక్క సిలిండర్ పాసుబుక్కు, మరియు ఆధార్ కార్డుతో నేరుగా వచ్చి అప్డేషన్ చేసుకోవాలని చేసుకోవాలని కోరారు. ఇది నిరంతర ప్రక్రియగా నిర్వాకులు పేర్కొన్నారు.

మహిళలకు బస్సు ఫ్రీ.. చార్జీ తీసుకున్న అక్కి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ -పెబ్బేరు

ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీంను మహాలక్ష్మిని శనివారం వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణించి అక్కి శ్రీనివాస్ గౌడు టికెట్టు తీసుకొని ప్రయాణించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కి సుశీల, మాజీ ఎంపీపీ పద్మావతి వెంకటరమణ. కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలు దిశగా ప్రభుత్వం అడుగులు.



నవ తెలంగాణ- వీపనగండ్ల

హామీల అమలు దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీలలో మహిళ లక్ష్మి పథకం కింద ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అమలు చేయడం జరిగిందన్నారు, అదేవిధంగా పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు పార్టీలకతీతంగా అతీతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. మిగతా హామీలను త్వరలో అమలు చేయడం జరుగుతుందన్నారు మహిళలు మహిళా లక్ష్మి పథకం ఉచిత ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చినందుకు రాష్ట్ర ప్రజల రుణం తీర్చుకోవడం జరుగుతుందన్నారు

శాసనసభ్యుడిగా జిఎంఆర్ ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ - మదనాపురం

దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యేగా జి. మధుసూదన్ రెడ్డి శనివారం నాడు తెలంగాణ అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేపట్టారు.ఈ సందర్భంగా మదనాపురం మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేశారు.ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు.దేవరకద్ర నియోజకవర్గం జిఎంఆర్ కృషి తోనే అభివృద్ధి జరుగుతదని నాయకులు సూచించారు.ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ప్రజా నాయకుడు జీఎంఆర్ పట్ల అందరి ఆశీర్వాదాలు ఉండాలని కోరారు.

చిన్ననాటి మిత్రుడు ఆర్థిక సహాయం



నవతెలంగాణ -వనపర్తి రూరల్

నేటి సమాజంలో చాలామంది సంతోషాల్లో ఉంటే పాలు పంచుకోంటుటారు దుఃఖాంలో ఉంటే దూరంగా ఉంటున్న పరిస్థితి నేటి సమాజంలో మనం చూస్తూనే ఉంటున్నాం అడ్డాకుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994 95 బ్యాచ్కు చెందిన నర్సింహులు గత సంవత్సరం డిసెంబర్ 9న మృతి చెందారు ఆ కుటుంబం మానసికంగా ఆర్థికంగా కృంగిపోయారు వారి కుటుంబ సభ్యులకు చేదోడు వాదోడుగా ఉండేందుకు అదే తరగతి చెందిన మిత్రులు వారి కుటుంబానికి శనివారం నాడు ఆర్థిక సహాయం అందించారు భవిష్యత్తులో వారి కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా సహాయం చేస్తామని ఆ కుటుంబానికి భరోసానిచ్చి 75 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యుల పేరిట పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేశారు అదేవిధంగా సుకన్య సమృద్ధి యోజన అకౌంట్లు తెరిపించి పదివేల డబ్బులను ఇచ్చారు ఈ కార్యక్రమంలో వెంకట్ సాగర్ దేవేందర్ రెడ్డి సతీష్ రెడ్డి నాగరాజు సాదిక్ శ్రీనివాసులు వెంకటయ్య శ్రీనివాసులు, చక్రపాణి ఖాజా బేగ్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా డాక్టర్ గోదల బీరయ్య యాదవ్



నవతెలంగాణ- వీపనగండ్ల; వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ చేతుల మీదుగా వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్ కు నియామక పత్రం అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా బీరయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని తిరిగి నన్ను రెండోసారి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రెండోసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ లను ప్రారంభం



నవతెలంగాణ -వనపర్తి రూరల్

శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినటువంటి 6 గ్యారంటీల పథకాలలో భాగంగా శనివారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి ఎదుట రాజు ఆరోగ్యశ్రీ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకాలను జిల్లా కలెక్టర్ తేజస్ తందులాల్ పవర్ లాంచగా ప్రారంభించారు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గేరంటీల హామీలలోని రెండు హామీలను ప్రారంభించారు అందులో ఒకటి రాజు ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా 10 లక్షలతో వైద్య పథకాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పోస్టర్లను విడుదల చేసి ఆయన ప్రారంభించారు రెండవది మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత (బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రాజు ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల వరకు పెంచారని దీనితో పేదలందరికీ 10 లక్షల వరకు అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అమలవుతుందని ఆయన అన్నారు ఇంతకుముందు ఆరోగ్యశ్రీలో ఐదు లక్షల వరకు ఉన్న వైద్య సదుపాయాన్ని 10 లక్షల వరకు పెంచడం వల్ల పేద కుటుంబాలకు ఎంతగానో అండగా ఉంటుందని ఆయన అన్నారు.రాష్ట్రంలో అన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపనల్డ్ ఆసుపత్రులలో తక్షణమే అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు రాజు ఆరోగ్య శ్రీ పథకంలో అమలులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టామని ఆయన తెలి పారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా రాష్ట్రంలోని మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యాలు శనివారం నుండి అమలులో ఉంటుందని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగ పరచుకోవచ్చని ఆర్టీసీ బస్సులలో తెలంగాణ రాష్ట్ర పరిధిలో పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ సిటీ ఆర్డినరీ మెట్రో ఎక్స్ప్రెస్ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని మహిళలు బస్సులలో ప్రయాణానికి తమ ఆదార్ కార్డును చూయించి తమ గమ్యస్థానాలకు ఉచితంగా ప్రయాణాలు సాగించు కోవచ్చునని ఆయన తెలిపారు



ఆయన వెంట డిఎంహెచ్వో జయ చంద్ర మోహన్ అడిషనల్ డిఎం హెచ్ఓ సాయినాథ్ రెడ్డి సూపర్డెంట్ నరేందర్ వైద్యాధికారులు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చీర్ల చందర్, కిరణ్ కుమార్ అధికారులు అవినాష్ కౌన్సిలర్ బ్రహ్మచారి సుమిత్ర యాద´గిరి,జయసుధ,చిర్ల సత్యం, వెంకటేష్ మేనేజర్ దేవేందర్ గౌడ్ ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

నవ తెలంగాణ- వనపర్తి : పంటలు ఎండిపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సమావేశం శనివారం డి బాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం)పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నటువంటి ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల గురించి ఆయన మాట్లాడారు. సీపీఐ(ఎం) పార్టీ విధానాల గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం మనదేశంలో హిందుత్వ ప్రచారాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని, డబ్బులు మందును విచ్చలవిడిగా పంచుతున్నారన్నారు. దీనికి అనుకూలంగా మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి కారణమైందని ఆయన అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజులలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని వారన్నారు. ఇందుకుగానూ బిజెపికి వ్యతిరేకంగా కార్మిక రైతులు వ్యతిరేక విధానాలను విందుత్వాన్ని వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిందని, జిల్లాల్లో గెలిచిన ఎమ్మెల్యేలు జూపల్లి కృష్ణారావు, మేఘ రెడ్డి ఎమ్మెల్యే ఎం మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తరపున శు భాకాంక్షలు తెలిపారు. వనపర్తి జిల్లాల్లోని చిన్నంబావి, వీపనగండ్ల మండలంలో దాదాపు పది గ్రామాల్లో పదివేల ఎకరాల రైతులు పంట పొలాలు వరి, ఉల్లి, మిర్చి పంటలు ఎండిపోయాయని అన్నారు. ఆ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున నీటిపారుదల శాఖ తరపున నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఎకరాకు వరికి 20,000 మిర్చి పంటకు ఒక లక్ష రూపాయలు నష్టపరిహారాన్ని చెల్లించాలని కొల్లాపూర్ మంత్రివర్యులు, జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకొని నష్టపరిహారాన్ని తక్షణమే వచ్చే విధంగా ఆయనను కోరారు. వనపర్తి జిల్లాల్లో వరి కొనుగోలు కేంద్రాలు తెరిచి గన్ని బ్యాగులు సుత్లీలను రైతులకు ఇప్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఒక క్వింటాలకు 500 బోనస్ చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మేకల ఆంజనేయులు, పుట్ట ఆంజనేయులు, జి ఎస్ గోపి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు



వనపర్తిలో...

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె చిత్రపటం ముందు కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచారు మహిళలకు శాలువాలు కప్పి సన్మానం చేశారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ అభిమానుల సోనియాగాంధీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు తెలంగాణను ఇచ్చింది సోనియాగాంధీని ఆమెకు ఈ ఎన్నికల ఫలితాల ద్వారా ఆమె పుట్టినరోజుకు బహుమతిని అంకితం చేస్తున్నామని వారన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి ఆరోగ్యలను తప్పకుండా అమలు చేస్తామని చెప్పారని అందులో భాగంగా నేడు రెండు పథకాలను అమలు పరచడం జరిగిందని ఇంతకుముందు ఉన్నటువంటి రాజు ఆరోగ్య భీమా ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం ద్వారా బీదలందరికి ప్రైవేటు ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందుతుందని అదేవిధంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఎక్కడ వెళ్లిన ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని మిగతా పథకాలను వడివడిగా అమలు చేస్తామని వారన్నారు



ఆత్మకూర్‌లో ...

చేయూత వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

వనపర్తి జిల్లా కేంద్రంలో చేయూత వృద్ధాశ్రమంలో సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అక్కడ కేక్ కట్ చేసి అన్నదానం చేశారు ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాజీ డిసిసి అధ్యక్షులు తైలం శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల ద్వారా పేదలందరికీ న్యాయం జరుగుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మకూర్;ఆత్మకూర్ ,అమరచింత మండల కేంద్రాలలో శనివారం సోనియాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర సోనియా గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు, అనంతరం ప్రభుత్వ వైద్యశాల యందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ ,మాజీ అధ్యక్షులు రహిమతుల్లా, నియోజకవర్గ యువజన నాయకులు తులసిరాజు, మహిళా సంఘ నాయకులు విజయలక్ష్మి, అనిత, పట్టణ మండల,పట్టణ ఎస్సి సెల్, బిసి సెల్, మైనార్టీ సెల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అమరచింతలో.. అమరచింత మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర సోనియాగాంధీ జన్మ దిన వేడుకలు నిర్వహించారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, బీసీ సెల్ నాయకులు విష్ణు,ఎస్.సి,నాయకులు ప్రకాశం, లక్ష్మి కాంత్ రెడ్డి,మరియు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో...

పెబ్బేరు:పెబ్బేరు మున్సిపాలిటీలోని సుభాష్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ 78వ జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ వేడుకలలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణ, పెబ్బేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి, పాతపల్లి సర్పంచ్ రవీందర్ నాయుడు, మాలపల్లె మజి ఎంపీటీసీ మన్యం, జగదీష్ రెడ్డి, నరసింహనాయుడు, గుండ్రాతి నరసింహ గౌడ్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ సాయి గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వీపనగండ్ల; మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధినేత సోనియాగాంధీ 77 జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, మాజీ మండల రైతు బంధు ఎత్తం కృష్ణయ్య యాదవ్ , మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నక్క విష్ణు, నాయకులు నరేందర్ రెడ్డి రఘు, మహేష్,పాము రాజశేఖర్ ,గోపి వెంకటయ్య యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

మదనాపురం;ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ వల్లనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చింతకుంట శేఖర్ అన్నారు.మదనాపురం మండలంలోని దుప్పల్లిలో శనివారం నాడు నాయకులతో కలిసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేకును కట్ చేసి పంచి పెట్టారు.తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రామన్ పాడ్ గ్రామంలో పిసిసి మైనారిటీ కార్యదర్శి అంజద్ అలీ అధ్వర్యంలో నాయకులు జన్మదిన వేడుకలను జరిపారు.కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ నాగరాజు,మాజీ ఎంపిపి మహదేవన్ గౌడ్, నాయకులు చిన్నరెడ్డి, డీలర్ లక్ష్మయ్య, రవి రెడ్డి,చక్రం రెడ్డి ,నజీర్,రాములు,వ్రెందర్, గోపాల్,విజయ్,ఖాజారాం,మనివర్ధన్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో...



వీపనగండ్లలో...

రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ కొత్త బస్టాండ్ అధ్యక్షునిగా మహబూబ్ అలీ



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

ఆటో కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆటో కార్మికులకు న్యాయం జరిగేలా పూర్తి సహకారం అందిస్తానని, ముం దుండి నడుస్తానని నూతనంగా ఎన్నికైన ప్రభుత్వం దృష్టికి కచ్చితంగా తీసు కువెళ్లి ఆటో కార్మికులకు న్యాయం జరిగే విధంగా ముందుంటామని అచ్చం పేట రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ కొత్త బస్టాండ్ అధ్యక్షులు మహబూబ్ అలీ అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ కొత్త బస్టాండ్ నూతన కమిటీ అధ్యక్షునిగా మహబూబ్ అలీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఆటో కార్మికులను గుర్తించి సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయంప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపు తున్నామని తెలిపారు.ఇచ్చిన ఆమెని వెంటనే అమలు పరచాలని కోరారు. కార్మికులంతా ఐక్యమత్యంతో ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకో వడానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ కార్మికులు వెంకటేష్, కాజామీయా, శ్రీనివాసచారి,అఖిల్, ఉస్మాన్,అశోక్,అన్వర్, శివ,అక్బర్,నిరంజన్,అశోక్, లక్ష్మయ్య ముస్తాక్,అజ్జు,శంకర్ పాల్గొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభం



నవతెలంగాణ- అచ్చంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలలో ప్రధాన మైనది మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులలో మహిళలు ఫ్రియా ప్రయాణం చేయవచ్చు. ఈ పథకాన్ని శనివారం అచ్చంపేట డిపోలో ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి అమ్రాబాద్ జడ్పిటిసి సభ్యురాలు డాక్టర్ అనురాధ ప్రారంభించారు. చాలామంది మహి ళలు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మేనిఫెస్టోను విడు దల వారీగా అన్ని పథకాలను అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకురాలు శారద, సుశీల, కౌన్సిలర్ సునీత రెడ్డి, నూరి బేగం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసయ్య యాదవ్ , నాయకులు గౌరీ శంకర్, కపిలవాయి శేఖర్, రామనాథం తదితరులు ఉన్నారు.

వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ బిజినేపల్లి

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలను రైతులను సద్వినియోగం చేసుకోవాలని కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ టి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని పాలెంలోని కేవీకేలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వివిధ ప్రాంతాల రైతులతో ఒకేసారి ఆన్లైన్లో చర్చాగోష్టిలో మాట్లాడారు. కేవీకేలో ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొన్న రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ సంబంధ పథకాలపై రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకొని కేంద్ర ప్రభుత్వానికి వివరించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే వ్యవసాయంలో రంగంలో అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించి అన్నదాతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమలో కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ ఆదిశంకర్, రామకృష్ణ, ప్రవీణ్, ఉన్నారు.

మండల అధ్యక్షుడికి సన్మానం..

వెల్దండ : కల్వకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసేందుకు మండల బాధ్యులతో కలిసి నిర్విరామ పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ , కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి , సేవాదళ్ జిల్లా ఉప అధ్యక్షులు పుల్లయ్య లను వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శనివారం శలువాలు కప్పిగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మండలంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పార్టీ ఆదేశాలతో ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా నిర్వహించి గ్రామీణ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన పార్టీ నాయకులు ఆనందించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాజశేఖర్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, బుచ్చన్న గౌడ్, ఈదన్న గౌడ్, భీమయ్య గౌడ్, అంజి బాబు, ఈదమయ్య, జంగయ్య, చంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే వంశీకృష్ణ విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ - ఉప్పునుంతల

అచ్చంపేట ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీలో అడుగు పెట్టిన ప్రజానాయకుడు మన ప్రాంతానికి నల్లమలగడ్డ అచ్చంపేట నియోజకవర్గంనికి మొదటిసారిగా విచ్చేయుచున్న డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎమ్మెల్యే విజయోత్సవ శుభసందర్భంగా బైక్ ర్యాలీ ఉంటుంది. ఉప్పునుంతల మండల అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.ఉంటుంది. కనుక ఉప్పునుంతల మండలం లోని అన్ని గ్రామాలు తండాలు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు,సీనియర్ యకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు,అనుబంధ సంస్థలు అందరూ పాల్గొనగలరు. ఆదివారం కల్వకుర్తి, దేవరకొండ, శ్రీశైలం రోడ్డు వద్ద వంగూర్ మండలం, ఉప్పునుంతల మండలానికి సమయం అక్కడ కేటాయించడం జరిగింది అని ఉప్పునుంతల మండల అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం

- రాజీవ్ ఆరోగ్యశ్రీ చేయూత ప్రారంభం
- నేటి నుండి మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణం
- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్
- పేద ప్రజల వైద్యానికి నూతన ప్రభుత్వం పెద్దపీట
- ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి





నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ఎమ్మెల్సీ కూచుక దామోదర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, మహిళ ప్రజా ప్రతినిధులు, వైద్యులు అధికారుల సమక్షంలో రాజీవ్ ఆరోగ్యశ్రీలో పదిలక్షల రూపాయల వైద్య ఖర్చుల చేయూతను ప్రారంభించడంతో పాటు, నాగర్ కర్నూల్ బస్టాండ్ లో శనివారం మధ్యాహ్నం రిబ్బన్ కట్ చేసి మహాలక్ష్మీ పథకంలో భాగంగా ఉచిత బస్సులను ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డిజిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలో భాగంగా శనివారం రెండు గ్యారెంటీలను ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇకపై రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడానికి ఈ పథకం ద్వారా వీలు కలుగుతుందని, అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. ఐదు లక్షల నుండి పది లక్షలకు వరకూ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్యానల్ ఉన్న ఆసుపత్రులలో నిరుపేదలకు పదిలక్షల రూపాయల వరకు కార్పొరేట్ వైద్య సహాయం అందనుందన్నారు.ఈ బృహత్కర కార్యక్రమంలో తను భాగస్వామ్యం అవుతున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. శాసనమండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాల ప్రకారం నేడు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి 5 లక్షల నుండి 10 లక్షలకు పేదల వైద్య సహాయానికి పెంచుతూ పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం ఆర్టీసీ బస్సుల్లో నేటి నుంచి లాంచనంగా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పోస్టర్లను ఆవిష్కరిస్తూ పథకాన్ని ప్రారంభించారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలతో కలిసి ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో సుధాకర్ లాల్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రఘు, ఆర్టీసీ ఆర్ ఎం ఓ శ్యామల డిపో మేనేజర్ దేవరాజ్ ఆర్టీవో ఎర్రి స్వామి, తాడూరు తెలకపల్లి పెద్దకొత్తపల్లి జెడ్పిటిసిలు రోహిణి గౌరమ్మ సుమిత్ర ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పథంలో దూసుకెళుతున్న ఉమామహేశ్వర క్షేత్రం

- దాతల కృషితో ఆలయం దినదిన అభివృద్ధి
- నాలుగు సంవత్సరాలలో గణనీయమైన మార్పు
- పర్యాటక రంగానికి ఊతమిస్తున్న క్షేత్రం
- జాతీయస్థాయిలో గుర్తింపు తేవడమే నా లక్ష్యం
- ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ కందూరి సుధాకర్

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి సిద్ధంగా ఏర్పడ్డ ప్రముఖ శివ క్షేత్రాలలో ఒకటిగా, శ్రీశైలం ఉత్తర ద్వారంగా ఖ్యాతి గడించిన ఉమామహేశ్వర క్షేతము గత నాలుగు సంవత్సరాల లో ఎక్కడా లేని విధంగా అన్ని రకాల అభివృద్ధి తో మరియు పర్యాటక క్షేత్రంగా విరాజిల్లుతోంది. వరుసగా మూడోసారి గా ఆలయ చైర్మన్ గా ఎన్నికైన కందూరి సుధాకర్ తన నాలుగు సంవత్సరాల పదవీకాలంలో చైర్మన్ పదవికి వన్నె తెచ్చేలా గణనీయమైన అభివృద్ధిని ఆలయ క్షేత్రాన్ని పరిసరాలను సుందరంగా తీర్చిదిద్ది భక్తులకు అన్ని రకాల వసతులను సమకూర్చి గతంలో ఎవరు చేయని విధంగా ఆలయం అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలలోనే కాక ఇతర రాష్ట్ర భక్తుల చేత మన్ననలు పొందుతున్నారు. ఆలయము అన్ని వసతులతో సుందరంగా, పర్యాటక రంగంగా మారడంతో తెలంగాణ రాష్ట్రం నుండే కాక పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, కేరళ, తమిళనాడు నుండి అనునిత్యం భక్తుల రాకపోకలు పెరిగి నిత్యము శివనామస్మరణతో మార్మోగుతోంది. విద్యా, విహారయాత్రలకు దూర ప్రాంతాల నుండి విద్యార్థులు, పర్యాటక ప్రేమికులు, ఆధ్యాత్మిక భక్తులు ఇక్కడికి వచ్చి ఆటపాటలతో సేదతీరి ఆలయంలో కల్పించిన నిత్యాన్నదానం వసతులతో సేదతీరి మధురస్మృతులతో పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా అభివృద్ధి చెందడానికి దోహదం చేస్తున్నారు. గతంలో చినుకు పడితే చిత్తడి చిత్తడిగా మారి రాలుదేరిన కంకర రాళ్లతో భక్తులకు నడపడానికి సైతం ఇబ్బంది పడే దారులను నేడు బెంగళూరు బండలతో, గ్రానైట్ బండలతో భక్తులకు నడకదారిలో ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా, వృద్ధులు సైతం అలవోకగా క్షేత్రాన్ని చేరుకునేలా బాటలను నిర్మించారు. ప్రమాదకరంగా ఉండే మెట్ల మార్గాలను సైతం బాగు చేయించి వాటికి రైలింగ్ భద్రత కల్పించారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు సేద తీరేందుకు డార్మెటరీ వసతి గృహాలను అన్ని సదుపాయాలతో నిర్మించి రూపకల్పన చేశారు. టూరిజం శాఖ వారితో సమన్వయపరిచి దాదాపు పది కోట్ల రూపాయల నిధులతో భక్తులు కొండపైకి చేరుకునేలా భోగ మహేశ్వరం నుండి అస్తవ్యస్తంగా ఉంటే మెట్లను క్రమ పద్ధతిలో అమర్చించి, రక్షణగా రెయిలింగ్ నిర్మాణం చేపట్టి తేలికగా కొండపైకి చేరుకునేలా చర్యలు తీసుకున్నారు. ఆలయముపైన ప్రతిష్టమైన ప్రహరీ గోడను మార్బుల్ స్టోన్లతో నిర్మించి వాటికి ప్రమాదాలు జరగకుండా స్టీల్ రైలింగ్ నిర్మింప చేశారు. మహిళలకు దుస్తులు మార్చుకునే గదులు విశ్రాంతిభవనాలు కళ్యాణ మండపాల నిర్మాణం చేయించారు. పాప నాశనం నుండి మన్ననూరు పోయే అడవి బాటలో చదును చేయించి మెట్ల మార్గాన్ని నిర్మింపజేసి రాకపోకలను సరళతరం చేశారు. పార్కింగ్ షెడ్ తో క్షేత్రానికి వచ్చే వాహనాలకు భద్రత కల్పించారు. ఆలయ పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దడమే కాక వచ్చిన భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహ కారంతో చేపట్టి అందరి ఆకలిని తీరుస్తూ క్షేత్రాన్ని అభివృద్ధి పతన తీసుకెళ్తున్నారు అని ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్ను ప్రజలు, భక్తులు, ప్రజా ప్రతినిధులు ప్రశంసలతో ముంచేత్తుతున్నారు.







దాతల సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలు



నాపై ప్రజలు భక్తులు పాలకులు నమ్మకం ఉంచి మహిమాన్వితమైన ఈ ఉమామహేశ్వర క్షేత్రానికి మూడోసారి ఆలయ చైర్మన్ గా ఎన్నుకున్నారని, ఈ నాలుగు సంవత్సరాల కాలంలో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా దాతల సహకారంతో దాదాపు 50 లక్షల రూపాయలతో మూడు విశ్రాంతి గృహాలు పాపనాశనం వరకు బెంగళూరు టైల్స్ తో రహదారి నిర్మాణం ప్రహరీ గోడ వాటికి మార్బుల్ స్టోన్లతో ప్రహరీ గోడ నిర్మించి వాటిని రూపకల్పన చేయించి భక్తులు ప్రమాద బారిన పడకుండా చర్యలు తీసుకున్నాను. ధ్వజస్తంభం కుప్పం నుండి తెచ్చిన రాయితో పటిష్ట నిర్మాణం చేసి చుట్టూ ఇత్తడి రైలింగ్ చేయించడం జరిగింది. ఆలయంలోపల ఇత్తడి రైలింగ్ తో పాటు గర్భగుడి ముఖద్వారాలకు దాదాపు 50 కిలోల వెండితో తొడుగులు చేయించడం జరిగింది. అమ్మవారి దేవత విగ్రహాలకు కూడా వెండితెడుగులు చేయించడం జరిగింది. వినాయక విగ్రహానికి ఐదు కిలోల తో వెండి తొడుగు చేయించడంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు దాతల సహకారంతో చేయించాను.

కందూరు సుధాకర్ ఉమామహేశ్వర క్షేత్ర చైర్మన్

జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ విజ్ఞప్తి

నవ తెలంగాణ- అచ్చంపేట

సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పట్ల నూతన కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ కార్యదర్శి కాలూరి శ్రీను విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో అయిన మాట్లాడారు.ప్రత్యేక తెలం గాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది అంటూ.. సభలు సమా వేశాలలో కెసిఆర్ ప్రగల్భాలు పలికారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించలేదు , కనీసం ఇంటి స్థలాలకు నోచు కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు అమలు తీరు పట్ల, ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న జర్నలిస్టు లపై అక్రమ కేసులు బనాయించి కెసిఆర్ ప్రభుత్వం చిత్రహింసలకు గురిచేసి ందన్నారు. గత 20, 30 ఏళ్లుగా. జర్నలిస్టు రంగంలో పనిచేస్తున్నవారు నేటికీ ఇంటి స్థలాలకు నోచుకోలేదన్నారు. ప్రవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టుల ఇద్దరు పిల్లలకు పూర్తి గా ఉచిత విద్యను అందించడానికి ప్రత్యేకమైన జీవో ను విద్యాశాఖకు విడుదల చేయాలని, కార్పొరేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు పూర్తిగా ఉచిత వైద్యం అందించే విధంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అచ్చంపేటలో కూడా జర్నలిస్టులు ఇళ్లస్థలాలకు నోచుకోలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మోసపూరిత మాటలు చెప్పుకుంటూ 10 ఏళ్లు కాలయాపన చేశాడని, తాను నమ్మి పూజించే కనకాల మైసమ్మ తల్లి మీద ప్రమాణం చేసి కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అచ్చంపేట జర్నలిస్టుల స్థితిగతులపై అవగాహన కలిగిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆటో బోల్తా : వ్యక్తులకు గాయాలు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



ఉప్పునుంతల మండలం వెల్టూరు గ్రామానికి చెందిన మినీ ఆటోలో వెల్టూరు నుండి అచ్చం పేటకు వెళ్తుండగా నడింపల్లి గ్రామం దగ్గర అదుపుతప్పి ఆటో బోల్తా పడిన ఘటనలో ముగ్గురు మహిళలు ఇద్దరు పురుషులకు గాయాలు అయ్యాయి. అటుగా వెళుతున్న ప్రజలు అంబు లెన్స్ కు ఫోన్ చేయడంతో వారిని అచ్చంపేట ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించి చికిత్స అందిస్తున్నారు.

శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ- బిజినేపల్లి

సార్థనప్త శనీశ్వర స్వామికి తిల, తైల అభిషేకాలు, శనిదోష నివారణకు భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని నంది వడ్డెమాన్లోని నందీశ్వరాలయం ఆవరణలోని శనీశ్వర స్వామికి శనివారం ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి వచ్చిన భక్తులు శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గవ్వమరం విశ్వనాథశాస్త్రి, గవ్వమఠం శాంతికుమార్, ఉమ్మయ్య. ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గోపాల్ రావు, వీరశేఖర్, ప్రభాకరాచారి తదితరులు ఉన్నారు.

ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు



కందనూలులో..

కందనూలు : జిల్లా కేంద్రంలోని ఎంఎల్సి కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి స్వగృహంలో గణంగా సోనియాగాంధిజన్మదినవేడుకులను కాంగ్రెస్ శ్రేణులు హాజరైన ఎంఎల్ సి కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి కౌన్సిలర్లు తీగల సూనీంద్ర,నిజాం పలువురు ఘనంగా నిర్వహించారు.

తిమ్మాజిపేట : తిమ్మాజిపేట మండల కేంద్రంలో శనివారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి శ్రీనివాస్ నాయకులు బహదూర్ మదవులు దేవస్వామి జాకీర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శనివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట, పోచమ్మ చౌరస్తా దగ్గర ఘనంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా పుట్టినరోజు వేడుకను కేక్ కట్ చేసు కొని ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్ర మంలో నాయకులు లింగామయ్య, నాగార్జున, భాస్కర్ రెడ్డి వెంకటయ్య, రాజ మౌళి, శ్రీశైలం, జనార్ధన్, గౌరీ, గుద్దటి బాలరాజు, రాజు, లింగమయ్య.. మల్లయ్య, జనార్ధన్, స్వామి, కృపైదులు, ష్ణ, సాయి, అనిల్, శ్రీశైలం రాజు, వెంకటేష్,ఇమ్రాన్,నిరంజన్, రవి రాంబాబు,ఉసేన్, శ్రీశైలం, ఖాదర్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ మండల ఇంచార్జి శేఖర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాత్లావత్ కృష్ణ, మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చింతగల శ్రీనివాసులు, ఐఎన్టిసి రామచంద్ర, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరు శీను, రక్త రాజా గౌడ్ మొగిలి జంగయ్య నాయకులు రామచంద్ర, సీనియర్ నాయకులు కదిరే జంగయ్య, రామచంద్రయ్య, బొల్లి లక్ష్మయ్య, వార్డ్ మెంబెర్ భాస్కర్,మాజీ వార్డ్ నెంబర్ వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్,నిరంజన్, బాలయ్య, మల్లేష్, శ్రీను, రాముడు, లింగం, పాల్గొన్నారు.

తెలకపల్లి : తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బంగారు తెలంగాణ లక్ష్యాలను సాధించుకుందామని జడ్పిటిసి సుమిత్ర అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, గ్రామ సర్పంచ్ సురేఖ బాలగౌడ్, మాజీ ఎంపీపీ బండ, మాజీ చైర్మన్ రంగారెడ్డి, సీనియర్ నాయకులు వెంకటయ్య గౌడ్, కొమ్ము పర్వతాలు, రాజేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఏం బాలగౌడ్, మాజీ ఎంపిటిసి కావేరి, జి ప్రకాష్, వారణాసి శ్రీనివాసులు, పాష, రాముడు, అరుణ్ రెడ్డి, జక్క శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ జానకి రాములు, జిలాని బాబా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజినేపల్లి :మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ చిత్రపటం ముందు కేక్ కట్ చేసి ఒక్కరికి ఒక్కరు తినిపించ కొని జన్మదినాని సంబురంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అదివాసీ రాష్ట్ర కార్యదర్శి వాల్యానాయక్, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి నజీర్, జిల్లా మైనార్టీ నాయకుడు ఖలీల్ పాష వెల్గొండ ఉపసర్పంచ్ పులిదండ నగేష్, గోవిందు నాయక్, రాంచందర్ నాయక్, జగ్గని రామకృష్ణ, భరద్వాజ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ఎండీ పాష తదితరులు ఉన్నారు.

ఊరుకొండ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక నిర్ణయం తీసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లీ సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉండాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటయ్య గౌడ్ అన్నారు. శనివారం ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షులు కుదుముల తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరస్వామి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జంగయ్య, మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయుడు, సేవాదళ్ అధ్యక్షులు గణేష్, మండల నాయకులు అయుబ్ పాషా, జంగారెడ్డి, వార్డ్ మెంబర్ రవి, రాజు, రఫీక్, సంగప్ప, శివ కుమార్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్, ఆదినారాయణ, కాంగ్రెస్ యువ నాయకులు రాఘవేందర్, నరేష్, ప్రసన్న, తేజ, గ్రామస్తులు, మహిళలు, వృద్ధులుపాల్గొన్నారు.



ఊరుకొండలో..

వెల్దండ : వెల్దండ మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి నాయకులు శనివారం పాలభిషేకం నిర్వహించారు. అలాగే బీసోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సర్పంచ్ భూపతిరెడ్డి , పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ , సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ , పార్వత్ రెడ్డి, కృష్ణ , రషీద్, శ్రీనివాస్ యాదవ్, శేఖర్ , కదూరం నాయక్ ,మల్లేష్ , సమీర్, కిస్టల్ , పుల్లయ్య , శంకర్ నాయక్ ,ఎర్రశీను,కొండయ్య, భరత్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, పెద్దకొత్తపల్లి సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ మెరుగు రాజు, ఎంపీటీసీ శశికళ శివశంకర్, సామాజిక సంఘ సంస్కర్త, కవి, గాయకుడు డాక్టర్ గాదరి చంద్రశేఖర్, ముష్టి పెల్లి సర్పంచ్ నాగమ్మ కురుమయ్య, అబ్దుల్ రసూల్, ఉప సర్పంచ్లు మేకల మల్లేష్, ఆదిరాల ఉపసర్పంచ్ మల్లేష్, వార్డు సభ్యులు మహేష్ ఆచారి, గడ్డి కోపుల ఎల్లయ్య, వంగూరి రాంప్రసాద్ ,అశోక్ రెడ్డి, కామ్రేడ్ సాయిలు ,బెట్టరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



బిజినేపల్లిలో..

హనుమాన్ స్వాముల పాదయాత్ర ప్రారంభం

నవతెలంగాణ- తెలకపల్లి

ఆధ్యాత్మికతతో శాంతి సహకార గుణాలు పెంపొందు తాయని హనుమాన్ గురు స్వామి రాజు అన్నారు. మండల దీక్షలు చేపట్టిన హనుమాన్ స్వాములు పదర మండలం మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి దర్శ నార్థం శనివారం మండల కేంద్రం నుండి పాదయాత్ర ప్రారం భించారు. సందర్భంగా మండల పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి పాదయాత్ర చేపట్టిన హనుమాన్ స్వాములకు ఘనంగా హనుమాన్ స్వాములు కుటుంబ సభ్యులు భక్తులు వారికి వీడుకోలు పలికారు ఈ కార్యక్రమంలో హను మాన్ గురు స్వాములు భారీగారి రమేష్, రాము,బోయరాజు, ఎల్లస్వామి, బి రమేష్ హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ గద్వాల
ఆదివారం 10 సెప్టెంబర్ 2023

ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి శుభాకాంక్షలు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డిని తిమ్మాజీపేటకు చెందిన ఎంపీటీసీ లీలావతి లింగం పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా గెలిచిన రాజేష్ రెడ్డి శాసనసభలో శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే ని కలిసిన ఎంపీటీసీ దంపతులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జంగయ్య శ్రీనివాసులు స్థానిక యువకులు కొందరు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

వికలాంగులకు ఉచిత బస్సు పాసు సౌకర్యం కల్పించాలి: ఎన్.పిఆర్.డి

నవ తెలంగాణ- కందనూలు

మహిళలతో పాటుగా వికలాంగులకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని నాగర్ కర్నూలు జిల్లా ఎన్.పి.ఆర్.డి. వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట్ల గౌతమ్, జిల్లా కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ శనివారం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ ప్రకారం ఉచిత ప్రయాణం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మానవతా కోణంలో ఆలోచించి ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వంపై పెద్ద భారం కూడా పడదని అన్నారు. ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తే చిన్న చిన్న వ్యాపారాలు, చిరు ఉద్యోగాలు, చదువులు, వివిధ వృత్తులు చేసుకునే వికలాంగులకు ఆర్థికంగా ఎంతో భారం తప్పుతుందని అన్నారు.

బాధిత కుటుంబానికి భరోసా : ఎంపీపీ,జడ్పీటీసీ



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం గువ్వలోని పల్లి గ్రామానికి చెందిన వావిళ్ళ సుల్తాన్ (43)అనారోగ్యానికి గురై మరణించిన విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ, జడ్పిటిసి, గువ్వల్లోనిపల్లి గ్రామంలో శనివారం వారి ఇంటికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఆర్థికంగా ఆదుకుంటామని పిల్లలకు భరోసా ఇచ్చారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే బాలానగర్ రాక

నవ తెలంగాణ- బాలానగర్



చర్చల నియోజకవర్గ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదివారం ఉదయం 10 గంటలకు బాలానగర్ అయ్యప్ప దేవాలయాన్ని సందర్శించడానికి జనంపల్లి అనిరుద్ రెడ్డి వస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడి గుట్ట శంకర్ తెలిపారు ఎమ్మెల్యేకు స్వాగతం పలకడానికి బాలానగర్ ముఖ ద్వారానికి మండల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే మొదటిసారి నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా ఆయనను పలువురు సన్మానించాల్సిందిగా కోరారు.

ఎద్దుల బండిపై నుంచి పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ -ఆత్మకూరు



అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లె గ్రామంలో శనివారం కురుమన్న,(42) తన సొంత పొలంలో కరిగేట చేసినారు పంపిణీ నిమిత్తం ఎద్దుల బండి పైనుంచి పంపిణీ చేస్తున్న సందర్భంలో ఆకస్మాత్తుగా బండి పైనుంచి కరిగేటలో పడి మరణించినాడు. అట్టి ప్రదేశంలో అతని కుమారుడు పొలంలోకి వచ్చిన కూలీలకు తెలిపి, ఆత్మకురు ప్రభుత్వ ఆసుపత్రి నందు తీసుకురాగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు పేర్కొన్నారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.

అనిరుద్ రెడ్డి గెలుపుపై కాంగ్రెస్ నాయకులు సంతోషం

రాజాపూర్ : తెలంగాణ ఎన్నికల సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు గెలుపొందితే 101 టెంకాయలు కొడతానని మాజీ వార్డు సభ్యులు మరియు తిరుమలి దేవుని గుడి చైర్మన్ చాకలి అంజనేయులు తిరుమలి దేవున్ని మొక్కుకున్నారు. డిసెంబర్ మూడో తారీకు వెలువడిన ఫలితాలలోకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడంతో సంతోషం వ్యక్తం చేస్తూ మొక్కుకున్నా మొక్కుబడిని రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ గారి అధ్యక్షతన ఈరోజు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ జడ్చర్ల నియోజకవర్గం ప్రజల పైన అతి ముఖ్యంగా ఉమ్మడి దొండ్లపల్లి గ్రామపంచాయతీ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గుడి చైర్మన్ చాకలి అంజనేయులు ఉమ్మడి దొండ్లపల్లి మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, వాహబ్, యాదయ్య, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ చింతకింది కృష్ణ, ఓ బి సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి నరసింహ, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు కల్లెపల్లి వార్డు సభ్యులు ధన్ రాజ్, రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, గ్రామ కో ఆర్డినేటర్ కృష్ణయ్య, గణేష్ ,చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంధుల పాఠశాలలో సోనియా గాంధీ జన్మదిన వేడుక

- జెడ్పీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరితమ్మ ధ్వర్యంలో

నవతెలంగాణ -ధరూర్

గద్వాల పట్టణంలోని అంధుల పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ సరితమ్మ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంధుల పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్టింగ్ చేసి విద్యార్థులకు సరితమ్మ తినిపించి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.



మహాలక్ష్మి పథకం ప్రారంభం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ , మహాలక్ష్మి పథకాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు.శనివారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ లో ముందుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు పథకాన్ని ప్రారంభించిన అనంతరం మహాలక్ష్మి పథకాలను జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య , జిల్లా ఎస్పి రితిరాజ్ తో కలిసి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం క్రింద 5 లక్షల వరకు ఉచితంగా వైద్య సౌకర్యం పొందేవారని, నేటి నుంచి ప్రవేశ పెడుతున్న ఆరోగ్య శ్రీ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల నుండి 10 లక్షల వరకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా లో 1,60,066 ఆహార భద్రత కార్డుదారులకు ,1672 (సర్జికల్,మెడికల్) ప్యాకేజీలు రాజీవ్ గాంధీ పథకం కింద వరిస్తుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందేలా కృషి చేయాలని వైద్య సిబ్బంది కి ఆదేశించారు.ఈ పథకం వలన సాధారణ వైద్యంతో పాటు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా వైద్యం అందుతుందన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలలో మహాలక్ష్మి చేయూత పథకలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గద్వాలలో శుభకర , స్రవంతి ఆసుపత్రి నందు రాజీవ్ గాంధీ ఆరోగ్య శ్రీ క్రింద వైద్య సేవలు అందించలనిన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తారని, వయస్సుతో భేదం లేకుండా ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ పథకం లాంచనంగా ప్రారంభిస్తున్నందున కరపత్రాలను జిల్లా కలెక్టర్ , జిల్లా పరిషత్ చైర్మన్ ,జిల్లా ఎస్పి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఆవిష్కరించారు.

అనంతరం మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులను జిల్లా కలెక్టర్ , జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా ఎస్పి , పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేందుకు మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసేందుకు వీరికి జీరో టికెట్ ఇవ్వబడుతుందన్నారు.ఆర్టీసీ సంస్థ పల్లె వెలుగుతో పాటు ఎక్స్ప్రెస్ లకు కూడా ఈ సౌకర్యం కల్పిస్తున్నదని తెలియజేశారు.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని బాలికలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలు, బాలికలు, విద్యార్థినులతో కలిసి జిల్లా కలెక్టర్ , జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా ఎస్పి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు బస్సులో ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, డి.ఎం.ఎచ్.ఓ శశికళ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కిషోర్, ఆర్టిసి డిపో మేనేజర్ మంజుల , జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక , బాలికలు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుక

- 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహనీయురాలు శ్రీమతి సోనియా గాంధీ
- జెడ్పీచైర్ పర్సన్ సరితమ్మ





నవతెలంగాణ- ధరూర్

గద్వాల నియోజకవర్గం పట్టణంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితమ్మ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా పట్టణంలోని రాజీవ్ సర్కిల్ నందు ఏర్పాటు చేసిన వేడుకలో సోనియా గాంధీ చిత్రపటాన్నికి క్షీరాభిషేకం చేసి,కేక్ కట్టింగ్ చేసి సోనియామ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సరితమ్మ మాట్లాడుతూ దేశంలో ప్రధాని గా అవకాశం వచ్చిన త్యాగం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని,పేదవాడు మూడుపూటలా భోజనం చేయాలని,వందరోజుల పని తీసుకొచ్చిన తల్లి,ప్రశ్నించే తత్వం బతికి ఉండాలని సమాచార హక్కు చట్టం ఇచ్చిన గొప్ప మహోన్నత వ్యక్తి,60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహనీయురాలు శ్రీమతి సోనియా గాంధీ గారికి జన్మదిన పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,నిరుపేదలకు 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం ప్రారంభించడం ప్రజల మనసులో గుర్తుండిపోతుందని సరితమ్మ అన్నారు.....ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పి చైర్ పర్సన్ బండారి భాస్కర్,గంజిపేట్ శంకర్, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి,ఓబిసి జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, మధుసూదన్ బాబు,అమరావాయి కృష్ణారెడ్డి, ఎం.ఎ. ఇషాక్,మోహన్ రావు,రామలింగేశ్వర కాంళ్లే,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, యూసుఫ్,బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి,వాకిటి సంజీవులు,డిటిడిసి నరిసింహులు, నాగేంద్ర యాదవ్,ఎల్లప్ప,భాస్కర్ యాదవ్,శ్రీనివాస్ గౌడ్,గట్టు గౌస్,అల్వాల రాజశేఖరరెడ్డి,షఫీవుల్లా,మాల శ్రీనివాసులు,జగదీష్,జమ్మిచేడు సురేష్, ఆనంద్, తిమోతి,కరాటే సత్యం,రాము,ధరూర్ శ్రీకాంత్ రెడ్డి,పూడూర్ ఈశ్వర్,బోయ శ్రీను, తాన్యనాయక్,నాగ శంకర్,జయక్రిష్ణ,మనోజ్, రామకృష్ణ,మహిమూద్,భాస్కర్ రెడ్డి, సత్యరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసిలు,మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు...













ముసుగు తొలగించరా

- ఎన్నికల అయిపోయిన ఇందిరాగాంధీ విగ్రహానికి ముసుకు తొలగించాలని అధికారులు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



ఎన్నికలలో భాగంగా కోడ్ అమలులోకి వచ్చిన అనంతరం రాజకీయ నేతల విగ్రహాలకు, పార్టీ గుర్తులకు ముసుగులు వేయడం ఆన వాయితీ. కానీ అచ్చంపేట పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి సాధారణ అసెంబ్లీ ఎన్నికల కోడు సమయంలో ముసుగు వేసి ఎన్నికలు పూర్తయి నేడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టి ఇందిరమ్మ పరిపాలన సాగిస్తున్న కానీ అధికా రులు ఇంతవరకు అట్టి విగ్రహానికి ముసుగు తీయకపోవడంతో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రానికి బోయ నర్సింహులు(43) ఆర్టైటాక్ తో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో డైరెక్టర్ అల్లే తిరుపతయ్య, బీఆర్ఎస్ పార్టీ ఉపద్యక్షులు రాచమల్ల యాదగిరి, దస్తగిరి, లింగం, కడల రవి, కొంగళ్ల శ్రీను, తోపు శ్రీను, వెంకటయ్య, జంగయ్య, పాలకొండ శంకర్, బోయ కురుమయ్యనాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్:రాజాపూర్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన మన్నెంకాడి నాగమ్మ(85) మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో %దీక్ష్మా% పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, వార్డ్ సభ్యులు మల్కీ శంకర్, యూత్ వింగ్ నాయకులు గుర్రంకాడి యాదగిరి, కుర్మయ్య, చెన్నయ్య అనిల్ కుమార్, ఆంజనేయులు, సత్తయ్య శ్రీనివాస్, రవీందర్ రవి, సాయిబాబా, ప్రవీణ్ యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చిక్కుడు వంశీకృష్ణ ఎమ్మెల్యే విజయోత్సవ ర్యాలీ ని జయప్రదం చేయండి.

అచ్చంపేట : ప్రజల మద్దతుతో అధిక మెజార్టీతో గెలిచిన డాక్టర్ వంశీకృష్ణ ప్రమాణ స్వీకారం చేసి నేడు అచ్చంపేటకు వస్తున్నారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నేడు ఆదివారం హాజీపూర్ చౌరస్తా నుండి అచ్చంపేట నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసయ్య యాదవ్ తెలిపారు. ఆసక్తిగల కళాకారులు , భజన బృందాలు , కోలాట బృందాలు వేషధారణ తో పాల్గొనలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలు, అభిమానులు అందరు విజయోత్సవ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఉప్పునుంతల : డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీని మండల వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రతిఒక్కరు తరలివచ్చి విజయవంతం చేయగలరని మండల ఎంపిపి తిప్పర్తి అరుణానర్సింహ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. నల్లమల ప్రాంతంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజల కోసం కొట్లాడి ప్రజా జీవితంలో ముందుకు పోయిన ప్రాంత బిడ్డ డాక్టర్ వంశీకృష్ణ అని అన్నారు. అలాంటి నాయకుడు ఓడినా ప్రజా జీవితంలో అలుపెరుగని పోరాటం చేసి ప్రజల్లో గెలిచారని వారు అన్నారు. డాక్టర్ వంశీకృష్ణ గెలుపు ప్రజలందరీ గెలుపు అని పార్టీలకతీతంగా ప్రతిఒక్కరు ఈసారి తీర్పు ఇచ్చారు అని అన్నారు. చరిత్రను తిరగరాసేలా ప్రాంత ప్రజలు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారిని గెలుపొందిన శుభసందర్భంగా.. రేపు అచ్చంపేటలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వాకిడి శ్రీహరికి శుభాకాంక్షలు



నవతెలంగాణ- ధన్వాడ

మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా శాసనసభలో అడుగుపెట్టిన సంతోషంతో పాతపల్లి గ్రామ ప్రజలు శ్రీహరి అన్నగారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో ఉన్నతమైన పదవులు రావాలని కాంగ్రెస్ అధిష్టానానికి కోరుతున్న గ్రామ ప్రజలు అభిమాన నాయకులు వై పాత పల్లి నరసింహ సంతోషంగా వ్యక్తపరిచారు

పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

-ఎస్సై జయప్రసాద్

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట మండల పరిధిలోని బొమ్మన్ పాడు గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి రు.40,200, ఆరు(6) సెల్ ఫోన్లు, పేక ముక్కలు, 9 మంది వ్యక్తుల వద్ద నుండి స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించి నట్లు ఎస్సై జయప్రసాద్ తెలిపారు.

9 మంది వ్యక్తులు బొమ్మాన్ పాడు గ్రామనికి చెందిన వారు పేకాట ఆడుతుండగా వారిని పట్టుకుని గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై జయప్రసాద్ తెలిపారు.

మాజీ చైర్మన్ వాసు దేవ రెడ్డి క్షమాపణ చెప్పాలి

- వికలాంగుల రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజ్వర్ నాగేష్ గౌడ్

నవ తెలంగాణ- ఊట్కూర్

వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాల ని వికలాంగుల రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజ్వర్ నగేష్ గౌడ్ శనివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ఇచ్చిన పత్రిక ప్రకటన ను తీవ్రంగా ఖండిస్తున్నాని ఆయన పేర్కొన్నారు వాసుదేవ రెడ్డి అనే నువ్వు రెండు దాకాలుగా వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ గా ఉండి జాతి కొరకు ఆలోచన చేయలేదని ఆరోపించారు ఎంతసేపు కేసీఆర్ కు అనుకూలంగా ఉండి నువ్వు కాంగ్రెస్ పార్టీని గానీ ముఖ్యమంత్రి గానీ అనడానికి హరత లేద ని ఆయన పేర్కొన్నారు గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి వికలాంగుల కొరకు ఏం చేయాలో బాగా తెలుసు అందులో భాగంగానే ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మొట్టమొదటి సంతకమే రజిని అనే దివ్యంగురాలికి ఉద్యోగం కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు దీన్ని బట్టి ముఖ్యమంత్రి కి దివ్యంగుల పైన ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని మేనిఫెస్టోలో అన్ని హామీలను నెరవేరుతుందని నమ్మకం దివ్యాంగులకు ఉందన్నారు వాసుదేవా రెడ్డి రెండు దాపాలుగా దివ్యాంగులకు చేసిన అన్యాయానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు

సుభాష్ మరణం తాండకు తీరని లోటు



నవతెలంగాణ- ధన్వాడ

సుభాష్ మరణం మా తాండకు తీరని లోటని తండావాసులు అన్నారు. బుడ్డా మరి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రమను గుంత తండా నివాసి అయినటువంటి బాలు సుభాష్ చవాన్ మరియు అతని భార్య బుజ్జి బై ఇలియాస్ బుజ్జమ్మ గురువారం ధన్వాడ గ్రామం నుంచి తిరిగి తన ఇంటికి మణిపూర్ తాండ దగ్గర బైకుపై వస్తుండగా మధ్యలో కుక్క అడ్డు రావడం వచ్చింది. దీంతో బైకు38 1434 పైనుంచి కిందికి పడి తీవ్రమైన గాయాలు కావడం జరిగింది వారి ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది వాళ్లకు హైదరాబాద్లోని యశోద హాస్పిటల్ కి తరలించారు. హైదరాబాద్ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు. తండావాసులు సుభాష్ మరణం మా తాండకు తీరని లోటు అని తండావాసులు రమేష్ అన్నారు.

పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు మంత్రి పదవి లభించడం పట్ల హర్షం

నవ తెలంగాణ -ఊట్కూర్

తెలంగాణ రాష్ట్రంలోని హస్నాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికైన పొన్నం ప్రభాకర్ గౌడ్ కు తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రిగా పదవి దక్కడం పట్ల తెలంగాణ గౌడ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారం హైదరాబాద్ లో ప్రభాకర్ గౌడ్ ను కలిసి హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల తో పాటు బీసీ సామాజిక వర్గాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లాలని అదేవిధంగా రవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ఆయన విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం



నవతెలంగాణ- కోస్గి

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల అమలులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంను ప్రారంభించిందని టిపిసిసి సభ్యులు వార్ల విజయకుమార్, మున్సిపాలిటీ అధ్యక్షులు బెజ్జ రాములు అన్నారు. శనివారం కోస్గి బస్ స్టేషన్ లో కాంగ్రెస్ మహిళా కౌన్సిలర్లు ప్రారంభించి, బస్సులో ప్రయాణించారు. రోగులకు పండ్లను పంచిపెట్టారు. అంతకుముందు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్, కౌన్సిలర్లు భాను నాయక్, ఇద్రిస్, మంజుల, సంగీత, అన్న కిష్టప్ప, నాగులపల్లి నరేందర్, ఫెరోజ్, సలీం, హాజీ భాయ్, కలీం, ఆసిఫ్, డీకే నాగేష్, విక్రమ్ రెడ్డి , ఆర్టీసీ అధికారులు ఆంజనేయులు, యాదయ్య, రాజ వర్ధన్, లాలియా నాయక్, మల్లయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మహాలక్ష్మి పథకం లో భాగంగా టీఎస్ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం శనివారం మధ్యాహ్నం నుండి అమలు కావడంతో మండల కేంద్రమైన ఊట్కూర్ లోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఉన్న బస్టాప్ లో బస్సులో ప్రయాణం చేస్తున్న మహిళలకు కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం ఒకటని నేడు ప్రారంభం కావడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్ష వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి కొక్కు శంకర్ అశోక్ దత్తు తోపాటు తదితరులు పాల్గొన్నారు

ధన్వాడ : అనంతరం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యములో మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బ్రంగారి.సుశీల బాయి ఆధ్వర్యంలో మొన్న జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లు ఇచ్చిన మొదటి హామీ అయిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు .ఏనుముల.రేవంత్ రెడ్డి శనివారం నుండి ప్రారంభించారునారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్.చిట్టెం,పర్ణికరెడ్డికి, శ్రీ.కుంభం .శివకుమార్ రెడ్డి కు ఆనందంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన నేపథ్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సుశీల బాయి,జెట్రిమ్. రాములమ్మ, మల్లమ్మ,నారాయణమ్మ వడ్డే.మంగమ్మ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ.కె.నరహరి ముదిరాజ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్క మహిళ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం

ఉచిత ప్రయాణ బస్సును ప్రారంభించిన జెడ్పి చైర్ పర్సన్



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జడ్పీ చైర్ పర్సన్ కే.వనజ ఆంజనేయులు గౌడ్ మరియు కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. వయస్సుతో సంబంధం లేకు ండా ప్రతి ఒక్క మహిళ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేయవచ్చని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కే.వనజ ఆంజ నేయులు గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో మొదటి పథకం మహాలక్ష్మి చేయూత పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఇందులో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తారని, వయస్సుతో భేదం లేకుండా ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలతో ఆరోగ్యశ్రీ ద్వారా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులలో వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించినట్లు తెలిపారు. నారాయణపేట డిపో లోని 87బస్సులు పల్లె వెలుగు మరియు ఎక్స్ప్రెస్ బస్సులలో ప్రయాణించవచ్చని కలెక్టర్ తెలిపారు. అనంతరం మహాలక్ష్మి పథకం పోస్టర్ను విడుదల చేసి జెండా ఊపి ఉచిత ప్రయాణం ప్రారంభించారు. కలెక్టర్ మహిళలకు టికెట్ పంపిణి చేసినారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రంజిత్ కుమార్, డిఎం అండ్ హెచ్ఓ సౌభాగ్య లక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ పావని, ఆర్టిసి డిప్యూటీ ఆర్.ఎం.కే.బాబు నాయక్, డి.య్యం లక్ష్మీ సుధా, అసిస్టెంట్ మేనేజర్ ఎం.అలివేలమ్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





నవ తెలంగాణ- మరికల్

మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ ప్రధాన చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నారాయణ పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, శివకుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు బెలగంది వీరన్న, కాంగ్రెస్ జిల్లా ఓబీసీ చైర్మన్ గొల్ల కృష్ణయ్య, సూర్య మోహన్ రెడ్డి, ఆధ్వర్యంలో శనివారం జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ 77వ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి మిఠాయిలు పేదలకు అరటి పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసు పార్టీ నాయకులు ధన్వాడ మండల పిఏసిఎస్ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, ఆనంద్ కుమార్, హరీష్, కోటకొండ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, జంగిడి రవి, ఆంజనేయులు, గొల్ల రాజు, సూర్య ప్రకాష్, రామకృష్ణ, కేడిఆర్, రామకృష్ణారెడ్డి, కస్పె నాగరాజ్, అంజిరెడ్డి, కురువ రఘు, జి మల్లేష్, కే విజయ్ కుమార్, మరికల్ భూసంరక్షణ కమిటీ సభ్యులు బసాయపల్లి మల్లేష్, సుదర్శన్, లక్ష్మయ్య, టైసన్ రఘు, మంగలి రఘు, గోవర్ధన్, కురుమయ్య, శేఖర్, రఘునాథ్ రెడ్డి మండల పరిధిలోని తీలేరు, వెంకటాపూర్, పల్లె గడ్డ, మాద్వార్ ,ఎలిగండ్ల, పసుపుల, ఇబ్రహీంపట్నం, పెద్ద చింతకుంట, రా కొండ, గ్రామంలో గ్రామ సర్పంచ్ రాజు, మాజీ సర్పంచ్ నరహరి, జైయసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోనియా గాంధీ జయంతి జరుపుకున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోనియాగాంధీ 77వ జయంతి జరుపుకున్నారు.

ధన్వాడ : తెలంగాణ ప్రదాత , ఎన్నో దశాబ్దాల కల , తెలంగాణ సాకారత , తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి , మిఠాయిలుపంపిణీ చేశారు.అదేవిధంగా ధన్వాడ మండల కేంద్రము లో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ. కె.నరహరి ముదిరాజ్ , పట్టణ అధ్యక్షుడు శ్రీ. జెట్రేం.లక్ష్మయ్య గౌడ్ , శ్రీ.చీర్ల. సుధాకర్‌రెడ్డి, జుట్ల.ఆనంద్ గౌడ్ ,చిట్టెం.రాఘవేందర్ రెడ్డి,చిట్టెం. దామోదర్ రెడ్డి, అధ్యక్షుడు శ్రీ.వెంకట్రం రెడ్డి,మాజీ అధ్యక్షుడు .సుదర్శన్ రెడ్డి, గోపాల్ రెడ్డి,నీరటి.రాంచందర్ , నరేందర్ గౌడ్ , అచ్చుబాబు, రఘు బి సి కాలని,టప్ప కృష్ణ ,జలీల్ పాశ,యూసుఫ్, గార్లపల్లి బాలస్వామి , సంద లక్ష్మయ్య, సంద బాలస్వామి , కోతి రాజు,ఖాదర్ పాశ , ఖాన్ సాబ్ , తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : సోనియాగాంధీ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన ఊట్కూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు శు భాకాంక్షలు తెలియజేస్తూ ఉట్కూరు టౌన్ లో బస్టాండ్ దగ్గర శ్రీ ఆంజనేయులు దేవాలయం దగ్గర సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి మోహన్ రెడ్డి లక్ష్మీ కాంత్ రెడ్డి రవికుమార్ దత్తు అశోక్ తో పాటు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

అలంపూర్ : అలంపూరు పట్టణంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని గాంధీ చౌక్ నందు సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్స్ పార్టీ నాయకులు ఇస్మాయిల్ మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష, మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఏర్పాటు చేశారని, ఆమెకు కానుకగా తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంపీపీ బేగంగోకారి, మహేష్ గౌడ్, సిపిఐ పెద్దబాబు, జాన్, నర్సన్ గౌడ్, ఫాయాజ్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.







హామీని ఇచ్చారు..అమలుపరిచారు

- శనివారం ప్రారంభమైన ఉచిత ప్రయాణం.
- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు



నవ తెలంగాణ- నర్వ

బస్టాండ్లలో రద్దీ పెరిగింది.బస్సులను ఎక్కెందుకు గుంపులు గుంపులుగా మహిళలు రావడం తో ఆర్టీసీ అధికారులు,పోలీసులు మహిళలను క్యూలో నిల్చబెట్టి బస్సు లోకి ఎక్కించడం జరుగుతుంది.దీంతో బస్సులో సగానికి పైగా మహిళలు ఉండడంతో సీట్ల కొరకు పురు షులు ఇబ్బందులు పడుతున్నారు.ఉచిత ప్రయాణం ప్రారం భించడంతో బస్సుల్లో రద్దీ పెరిగింది. బస్సుల్లో రద్దీ పెరిగి కూర్చోవడానికి సీటు దొరకక పోవడంతో టికెట్ తీసుకునే వారికి సీటు లేదు కానీ ఉచితంగా ప్రయాణించే మీకు సీట్లు ఇవ్వాలా అని మహిళలతో పురుషులు వాగ్వాదం చేస్తున్నారు. మహిళలు ఒక్కటే ఓటు వేశారా పురుషులు ఓటు వేయలేదా మమ్మల్ని కూడా ఫ్రీగా తీసుకెళ్లాలని కండక్టర్ తో వాదిస్తున్నారు. ప్రభుత్వము మహిళలకు మాత్రమే ఈ అవకాశాన్ని ఉందని పురుషులు తప్పనిసరిగా టికెట్ తీసుకోవాలని నచ్చజెప్పుతో టికెట్లు ఇస్తున్నారు. అయితే ఈ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై పురుషుల నుంచి భిన్నమైన స్పందన వస్తుంది. రకరకాల మీమ్స్ సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. ఇకనుండి ఇళ్లల్లో ఉండే స్త్రీలను ఏమీ అనకండి.. వాళ్లకు ఇకపై బస్సు ఫ్రీ. మీ మీద కోపంతో వాళ్ళు ఏ బస్సు అయినా ఎక్కితే, వాళ్లను వెతకడానికి మీరు డబ్బులు పెట్టుకొని తిరగాలి అంటూ సోషల్ మీడియాలో మీమ్స్ చెక్కర్లు కొడుతున్నాయి. ఇక మహిళలకు ఉచిత బస్సుల వల్ల, బస్సులలో మహిళల డామినేషన్ పెరుగుతుందని ఇలాంటి సమయంలో పురుషుల కోసం ఆర్టీసీ కొన్ని చర్యలు చేపట్టాలని కూడా సూచనలు వెల్లువెత్తుతున్నాయి. మగవారిని గౌరవిద్దాం మగవారికి కేటాయించిన సీట్లలో మగవారిని కూర్చోనిద్దాం. ఈ బస్సు మన అందరిదీ అంటూ మీమ్స్ చెక్కర్లు కొడుతున్నాయి. ఒకప్పుడు స్త్రీలను గౌరవిద్దాం.. వారికి కేటాయించిన సీట్లలో వారిని కూర్చోనిద్దాం అంటూ ఆర్టీసీ బస్సులలో పెద్ద ఎత్తున రాసి ప్రచారం చేసిన ఆర్టీసీ, ఇప్పుడు దానిని మార్చి మగవారి కోసం రాయాలని కోరుతున్నారు. మహాలక్ష్మి పథకం వల్ల మగవాళ్ళు పడే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సోషల్ మీడియాలో వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. మహాలక్ష్మి పథకం వల్ల మగవాళ్లకు వచ్చిన ఇబ్బంది మరెవరికి రాకూడదని సోషల్ మీడియాలో లబోదిబోమంటున్నారు. చివరికి బస్సుల్లో మగవాళ్ళ కోసం సీట్లు కూడా ఉండని పరిస్థితి దాపురించిందని నెటిజన్లు సరదాగా ఈ పథకం పై సెటైర్లు వేస్తున్నారు. ఇక నేడు మహాలక్ష్మీ పథకం ప్రారంభం కావటం తో ఆర్టీసీ బస్సులలో మహిళల హడావిడి కొనసాగుతుంది.తెలంగాణలో ఏర్పడిన నూతన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా.. అమలు చేసిన నేపథ్యంలో నవతెలంగాణ మహాలక్ష్మి పథకం ద్వారా లబ్ది పొందుతున్న ఆడపడుచులు ఏమనుకుంటున్నారు ఎలా ఫీలవుతున్నారో తెలుసుకునే ప్రయత్నం చేస్తోంది. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు, ట్రాంజెండర్స్ తెలంగాణ వ్యాప్తంగా ఉచిత బస్సు సేవలు (పల్లె వెలుగు, ఆర్డినరీ, ఎక్స్ప్రెస్) అందుబాటులోకి వచ్చాయి.ఈ సందర్భంగా నవ తెలంగాణ తో మహబూబ్నగర్ ఆర్టీసీ బస్టాండ్ లో మహిళ ప్రయాణికులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఆడపడుచులకు లబ్ధి చేకురెలా ఉచిత ప్రయాణాన్ని అందించడం సంతోషంగా ఉందని చెబుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి.. మహిళ ఆడపడుచులకు ఇచ్చిన హామీని ఇంత త్వరగా హామీ.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సోనియా గాంధీ పుట్టిన రోజు నేపథ్యంలో.. ఈరోజు నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలందరికీ ఉచిత బస్ సౌకర్యం కల్పించడం గొప్ప విషయం అని.. ఈ పథకాన్ని ఐదు సంవత్సరాలపాటు కొనసాగించాలని మహిళలు కోరుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కాంగ్రెస్ మేనిఫెస్టో ఆరు గ్యారెంటీలలో ఒకటైన టువంటి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం తెలంగాణ ప్రదాత మాజీ ప్రధాని సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శనివారం మధ్యాహ్నం నుండి ప్రారంభించడం జరిగింది.ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించడంతో బస్సులన్నీ మహిళలతో కిటకిటలాడుతున్నాయి

కొత్త అనుభూతి లభించింది



మొదటిసారి ఇలాంటి టికెట్ లేకుండా ఉచితంగా ప్రయాణం చేయడం కొత్త అనుభూతిని ఇస్తుందని పలువురు మహిళలు పేర్కొన్నారు. .సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలు స్పెషల్ థాంక్స్ చెబుతున్నారు.

ఎం పావని మహిళ,
రాయికోడు నర్వ మండలం





కలెక్షన్ తగ్గింది.....

బస్సు హైదరాబాదు నుండి ప్రారంభమై రాయచూర్ వరకు వెళ్లి తిరిగి హైదరాబాద్ వచ్చేవరకు ఇంతకుముందు 30 వేల వరకు కలెక్షన్ అయ్యేదని.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా కలెక్షన్ తగ్గిందని.నిన్న మొన్నటి వరకు 30 వేల వరకు వచ్చే కలెక్షన్ శనివారం 20 వేలు రావడం జరిగింది.పదివేలు తగ్గడం జరిగింది.

సుల్తానా బస్సు కండక్టర్
హైదరాబాద్ డిపో నెంబర్ 1.